తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
12 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :

## బహిరంగ ప్రదేశాలలో చెత్త వేసిన.. నిషేధిత ప్లాస్టిక్ వినియోగించిన జరిమానా..

### రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీ..



**గోదావరిఖని, జనంసాక్షి :**
బహిరంగ ప్రదేశాలలో చెత్త వేసినా , నిషేధిత ప్లాస్టిక్ వినియోగించినా జరిమానా విధించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) అండ్ రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణశ్రీ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం పారిశుద్ధ్య పర్యవేక్షకులు, నీటి సరఫరా సిబ్బంది , మెప్మా సిబ్బంది , వార్డు అధికారులతో వేర్వేరుగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా పారిశుద్ధ్య పర్యవేక్షకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రోడ్లు , కాలువలు , ఓపెన్ ప్లాట్ లలో చెత్త వేసి అపరిశుభ్రత కు కారణమవు తున్నవారి నుండి జరిమానా వసూలు చేయాలని అన్నారు . ప్రతి ఇంటి నుండి తడి చెత్త , పొడి చెత్త వేర్వేరుగా సేకరించేందుకు ఏర్పాట్లు చేయా లని అన్నారు. మురుగు నీటి కాలువల్లో పూడిక తీత , స్ప్రే , ఫాగింగ్ , ఆయిల్ బాల్స్ వేయడం వంటి అన్ని పనులు ప్రణాళికా బద్ధంగా నియమిత షెడ్యూల్ ప్రకారం చేపట్టాలని అన్నారు. ప్రతి స్వచ్ఛ ఆటో పూర్తి సామర్థ్యంతో రెండు సార్లు డంపింగ్ యార్డ్ కు వెళ్లాలని అన్నారు. వాహనాల న్నిటినీ మంచి కండిషన్ లో పని చేసేలా చూసుకోవాలని అన్నారు. ఆరోగ్య శాఖ సిబ్బందిని సమన్వయం చేసుకొని జ్వరాలు ఎక్కువగా వస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. అనంతరం నీటి సరఫరా విభాగం సిబ్బందితో



## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన సింగిల్ విండో చైర్మన్

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక సహకార సంఘ భవనం, కేడిసిసి బ్యాంక్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కన్నాల సింగిల్ విండో చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ దంపతులను సన్మానించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

**మంథని, (జనంసాక్షి) :**
కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా సోమవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసిన పంతకాని తిరుమల%-%సమ్మయ్య దంపతులను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్ కార్యాచరణలో విజయాలు సాధించాలని హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.



## సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష సమావేశం

- పాల్గొన్న నీటి పారుదల శాఖ అధికారులు
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ(జనంసాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజక వర్గ పరిధిలో కొనసాగు తున్న

మిగతా 9లో



# రైతులకు యూరియా కూడా అందించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది

**○ప్రభుత్వ ముందస్తు ప్రణాళిక లేక ఇబ్బందులు పడుతున్న రైతులు ○యూరియా సమస్యపై ఎప్పటిలోగా పరిష్కరిస్తారో ప్రభుత్వ విప్ స్పష్టతనివ్వాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా , వేములవాడ, ప్రతినిధి ఆగస్టు 11 (జనంసాక్షి):** రైతులకు కనీసం పంటకు నీరు అందించకపోగా ఆరుగాలం కష్టపడి సాగు చేసుకున్న పంటలకు యూరియా కూడా అందించలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు మండిపడ్డారు.సోమవారం ఆయన ప్రకటన విడుదల చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో నెలకొన్న యూరియా సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడంతో పాటుగా రైతుల అవసరాలకు సరిపడే విధంగా సరఫరా చేయాలని డిమాండ్ చేసారు.జిల్లాలో సాగు విస్తీర్ణం, పంటల వివరాలు సేకరించి అవసరమయ్యే ఎరువులపై ముందస్తు ప్రణాళిక చేయాల్సి ఉండేదన్నారు.జిల్లాలో ముందస్తు ప్రణాళిక చేయకపోవడం వల్లే బస్తా యూరియా కోసం గంటల తరబడి అర్ధరాత్రి వరకు వేచి ఉండాల్సిన పరిస్థితులకు కారణమైన యంత్రాంగంపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.గత నాలుగైదు రోజులుగా అన్నదాతలు యూరియా కోసం నానా అవస్థలు పడుతుంటే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. నాలుగు రోజుల క్రితం ఆయన సొంత గ్రామం రుద్రంగిలో యూరియా కోసం అన్నదాతలు దాదాపు పది గంటల పాటు నిరీక్షణ చేసిన విషయం తెలిసి కూడ ఆయన స్పందించక పోవడం బాధకరమన్నారు.ఈ సమస్య బయటకు రాగానే ఒక విప్‌గా యుద్ధప్రాతిపదికన కలెక్టర్, ఇతర అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి.. జిల్లాకు కావాల్సిన యూరియా ఎంత వచ్చింది,ఇంకా ఎంత రావాల్సి ఉంది,కొరత ఏర్పడేందుకు కారణాలు ఏమిటీ, లోపాలు ఎక్కడున్నాయనే అంశాలను లోతుగా పరిశీలించి పరిష్కారం కోసం చర్యలు చేపట్టడంలో విప్ తో పాటుగా జిల్లా అధికారులు విఫలమయ్యారన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడ లేనంత యూరియా కొరత రాజన్న సిరిసిల్ల జిల్లాలోనీ వేములవాడ నియోజకవర్గంలో తలెత్తినట్లు కనిపిస్తుందన్నారు. సోమవారం చందుర్తి, సనుగుల తదితర సొసైటీల వద్ద పోలీసుల పహార మధ్య యూరియా పంపిణీ చేయడం దీనికి సాక్ష్యమన్నారు.ఒకరద్దరు కాదు.. వందలాది మంది రైతులు అందులోనూ మహిళా రైతులు ఇండివద్ద వారి పని విడిచి పెట్టుకొని గంటల తరబడి యూరియా కోసం కేంద్రాల వద్ద చెప్పులను క్యూలో పెట్టి నిరీక్షించడంచూస్తే మళ్లీసమైక్య రాష్ట్రంలోని పరిస్థితులు కనిపిస్తున్నా యన్నారు. ఇప్పటికే సాగు నీటికోసం అన్నదాతలను ఆగం చేస్తున్న ప్రభుత్వం అష్టకష్టాలు పడి వేసుకున్న పంటలకు సకాలంలో యూరియా ఇవ్వక రైతులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. రైతుల పట్ల చూపుతున్న వివక్షతను బీఆర్ఎస్ పక్షాన సహించే ప్రశ్నేలేదన్నారు. తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తే కాంగ్రెస్ మాత్రం రోజురోజుకు అన్నదాతను అన్నిరకాలు ఇబ్బందులు పెడుతూ వస్తుందన్నారు. ఇప్పటికైనా యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను ఎప్పటిలోపు పరిష్కరిస్తారో యుద్ధప్రాతిదికన విప్ చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు.యూరియా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వ తీరుకునిరసగా మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ సమస్యను ఎదుర్కొంటున్న వేములవాడ నియోజకవర్గాలోని మండలాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టి రైతుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.రైతుల సమస్యల పట్ల సర్కార్ స్పందించకపోతే రైతులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వానికి బుద్ది చెపుతామన్నారు.రైతుల అవసరాలకు సరిపడే విధంగా యూరియా ఏ తేదీ లోపు సరఫరాచేస్తారో చెప్పాలని చల్మెడ లక్ష్మీనరసింహారావు డిమాండ్ చేశారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భోజనం స్టీల్ ప్లేట్స్ అందజేత



యైటింక్లయిన్ కాలని ఆగస్టు 11 (జనంసాక్షి) : రామగుండం నియోజకవర్గం పరిధి అల్లూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భోజనం ప్లేట్స్ అందజేశారు. అల్లూరు హనుమాన్ టెంపుల్ ఆలయ పూజారి కాయితాజు చరణ్ స్వామి కాబోయే సతీమణి లక్ష్మీ పుట్టినరోజు సందర్భంగా సోమవారం ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు భోజనం స్టీల్ ప్లేట్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి హాజరై మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని చదువు నేర్పిన ఉపాధ్యాయులకు, మీకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకువచ్చే విధంగా ఎదగాలని కోరారు. చిన్నారులకు ప్లేట్స్ అందజేసిన ఆలయ పూజారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క రాజు, పాఠశాల సిబ్బంది హెచ్ఎం భాగ్య సుధా, గోపికృష్ణ, సంపత్, వరలక్ష్మి, పద్మావతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



కథలాపూర్,ఆగస్టు 11 (జనం సాక్షి) కథలాపూర్ మండలంలో సోమవారం రోజు నుండి 1 సం. నుండి 19 సం.ల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం కథలాపూర్ మండలంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని డా. సురేంద్ర, ఆర్ బి ఎస్ కె వైద్యాధికారి కథలాపూర్ మండలము జడ్పిహెచ్ఎస్ సిరికొండ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యా అధికారి ఎల్. శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. డా. సురేంద్ర మాట్లాతూ,పిల్లల్లో నులిపురుగుల సమస్య వల్ల శారీరక, మానసిక ఎదుగుదల లో ఆటంకం కలుగుతుందని, అందుకే ప్రతి ఒక్కరు ఈ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో వైద్య విభాగం ఫార్మసిస్ట్ సుభాష్, ఏ ఎన్ ఎమ్ స్వప్న, ఉపాధ్యాయులు అనిత, శ్రీనివాస్, కవిత,విజయ, వనతడుపుల రవికుమార్, లక్ష్మీనారాయణ, అమిత్ పాల్గొన్నారు. ఆగస్టు 11న పాఠశాలలలో మరియు ఆంగన్‌వాడీ కేంద్రాలలో మాత్రల పంపిణీ జరిగింది. పాఠశాలకు రాని పిల్లలకు ఆగస్టు 18న మాత్రలు అందిస్తారని తెలిపారు .

## జడ్పిహెచ్ఎస్ స్కూల్లో విద్యార్థులకి నులిపురుగుల మాత్రలు

కథలాపూర్, ఆగస్టు11( జనం సాక్షి )కథలాపూర్ మండలంలోని సోమవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.సింధూజ కథలాపూర్ మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి "నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని" ప్రారంభించారు. ఈ సందర్భంగా 1సం. నుండి 19సం. వరకు వయస్సు గల పిల్లలందరూ ఈ ఆల్బెండజోల్ నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవాలని సూచించారు. ఈ మాత్రలు నమిలి మింగడం వల్ల కడుపులో నులిపురుగులు నశించి అందరు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులు అవుతారని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి.సింధుజ,సామాజిక ఆరోగ్య అధికారులు టి.వేణుగోపాల్, సుగుణ,ఆరోగ్య పర్యవేక్షకులు టి.శ్రీధర్, ఏ.ఎన్.ఎం. శిరీష, ప్రధానోపాధ్యాయుడు సిరిపురం ధరందీప్ మరియు ఉపాధ్యాయ బృందం, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



# దేశంలో ఇసి ఓట్ల దొంగతనం ప్రజాస్వామ్యానికి అవమానం

**భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి మా పోరాటంలో మాతో చేరండి**
**పెద్దపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్**

**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 11 (జనంసాక్షి)** : దేశంలో ఇసి ఓట్ల దొంగతనం ప్రజాస్వామ్యానికి అవమానమని, భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి మా పోరాటంలో మాతో చేరండని పెద్దపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ ప్రజలకు సూచించారు. సోమవారం కాలనిలో ఆయన మాట్లాడుతూ... రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్, రాష్ట్ర ఐటీ పరిశ్రమశాఖ మంత్రి శ్రీధర్ బాబు అడుగు జాడలో ముందుకుపోతున్న సందర్భంలో భారతదేశంలో ప్రజాస్వామ్యం పునాది స్వేచ్ఛ యుతమైన న్యాయమైన ఎన్నికలపై ఆధారపడి వుంటుందన్నారు. ఎన్నికల సంఘం ఈ ప్రక్రియను పరివేక్షచే కీలక సంస్థగా వుందని, అయితే ఇటీవల కాలంలో ఇసీ ఓట్ల దొంగతనం పాల్పడుతుందని కేంద్రంలో భారతీయ జనతా పార్టీకి వత్తాసు పలుకుతూ ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పోడుసుందన్నారు. బిజెపి భారతీయ ఎన్నికల కమిషన్ ఇసీ ఓట్లు దొంగతనం మన ప్రజాస్వామ్యంపై ఒక బహిరంగ దాడియని, మన దేశంలో కాపాడుకోవడానికి ఈ ఓట్లు చోరీకి వ్యతిరేకంగా మనం అందరం గొంతు పెంచుదామన్నారు. దానిలో భాగంగా ఈ వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఓట్‌చోరి .ఇన్/ ఈసీడిమాండ్, లేదా 9650003420 నెంబరికి మిస్‌కాల్ చేయాల న్నారు. భారత దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాటంలో మాతో చేరా లని




ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో మారేపల్లి సాగర్, జె. కిషోర్ కుమార్, ఈశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నిలకు వచ్చే వారంలో నోటిఫికేషన్ జారీకి సిద్ధమా

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (జనంసాక్షి)** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వంసి ద్ధమవుతోంది.ఎన్నికల సంఘాన్ని ఎన్నికలనిర్వహణకు సిద్ధం చేస్తూనే రిజర్వేషన్లపై ఏదో ఒకటి తేల్చి ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసుకుంటోంది.రాష్ట్రంలో బిసిల రిజర్వేషన్ అంశం ఎటు తేలక పోవడంతో ప్రభుత్వం సందిగ్ధంలో ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు విధించిన గడువు మేరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకే సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.ఈ నెల లోనే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి ఎన్నికలకు వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. వచ్చే వారం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని తెలిసింది. చట్ట బద్దంగా రాష్ట్రంలోని బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వలేని పరిస్థితి నెలకొనడంతో ఇక ప్రత్యామ్నాయంగా పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని సిద్ధమ వుతున్నట్లు సమాచారం. ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చి ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేందుకు నిర్ణయించినట్లు తెలుస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా 5,773 ఎంపీటీసీ స్థానాలు, 566 జడ్పీటీసీలు, 31 జిల్లా పరిషత్తులు, 12,778 పంచా యతీలు,1,12, 934 వార్డులను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే ఖరారు చేసింది. ముందు పరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అధికార యంత్రాంగం కూడా ఈ దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. మండల, గ్రామ స్థాయి నుంచి ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ శాఖ రిటర్నింగ్ అధికారులకు సమాచారం వచ్చినట్లు చెబుతున్నారు. సోమ, మంగళవారాల్లో ప్రభుత్వం ఉన్నత స్థాయిలో నిర్ణయం తీసుకుని వివరాలను వెల్లడించే అవకాశం ఉంది. హైకోర్టు పెట్టిన గడువులోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం చురుగ్గా ఏర్పాట్లు చేసుకుంటుంది.ఎన్నికల సిబ్బందిని సిద్ధం చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు వచ్చినట్లు చెబుతున్నారు. వార్డుల వారీగా సిబ్బంది వివరాలు సిద్ధం చేయాలని కోరింది. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు, వార్డులు,జడ్పీటీసీ, ఎంపీటీసీల వివరాలు ఇప్పటికే ఎన్నికల సంఘానికి ప్రభుత్వం అందజేసింది. రిజర్వేషన్ల జాబితా ఇస్తే ఎప్పుడు అవసరమైతే అప్పుడు నోటిఫికేషన్ ఇచ్చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఎన్నికల సంఘం చేస్తోంది. హైకోర్టు గడువు మేరకే స్థానిక ఎన్నికల విషయంలో ప్రభుత్వం ముందుకెళ్లే పరిస్థితి ఉంది. ఎన్నికలపై హైకోర్టు విధించిన గడువు సెప్టెంబర్ 30 నాటికి పూర్తి ప్రణాళికతో ప్రభుత్వం సిద్ధం కాలేకపోతే మరికొన్ని రోజులు గడువు పెంచేవిధంగా ప్రభుత్వం కోరే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆర్డినెన్స్ ,బిల్లులకు లభించని ఆమోదం.బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ చట్టం తేవాలని ప్రయత్నిస్తే రాష్ట్రపతి వద్ద ఇంకా ఆ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి.మరో వైపు ఆర్డినెన్స్‌తో ఎన్నికలు నిర్వహిచేందుకు సిద్దపడితే అందుకు గవర్నర్ ఆమోద ముద్ర వేయలేదు. ఈ పరిస్థితిలో రాజకీయంగా బిసి రిజర్వేషన్లు 42 శాతం అమలు చేసేలా అన్ని పార్టీలపై ఒత్తిడి తేవాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. ఇటీవల కాలం లో ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించిన విషయం తెలిసింది. 2019 లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గత ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. కొన్ని జిల్లాల్లో బిసిలకు రిజర్వు చేసిన స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లోనూ బీసీలు పార్టీ పరమైన మద్దతుతో ఎక్కువ మంది గెలిచారు. ఇప్పుడు కూడ అదే పద్దతిలో పాత రిజర్వేషన్లనే అమలు చేస్తూనే చాలా చోట్ల బిసిలకు జనరల్ స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వడం ద్వారా ప్రభుత్వపరంగా అనుకున్నది సాధించేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఆలోచనలో ఉంది.




## నులిపురుగుల నివారణ దినోత్సవం



**సిరిసిల్ల టౌన్ ఆగష్టు 11(జనంసాక్షి)** సిరిసిల్లా నెహ్రు నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోజాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు MEOదూస రఘుపతి చేతుల మీదుగా ఆల్బెండజోల్ మాత్రలను,వైద్య సిబ్బంది ఏఎన్ఎం, ఆశ అనితల సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నులిపురుగుల నివారణ ప్రాముఖ్యతను, నులిపురుగుల వలన కలుగు అనర్ధాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం వాసాల హరిప్రసాద్,ఉపాధ్యాయులు నందిని,లావణ్య, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా ఆలయ వసతి గదుల తనిఖీలు చేసిన ఆలయ ఈవో

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (జనంసాక్షి)**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి సంబంధించిన భీమేశ్వర సదన్ వసతి గదుల సముదాయం జాతర గ్రౌండ్ నందు గల గదుల విచారణ కార్యాలయము మరియు ఇతర ధర్మశాలలలో ఆలయ ఈఓ రాధాబాయి ఆదివారం రాత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల పని తీరు పరిశీలించారు.వసతి గదులకు సంబంధించిన డైలీ కలెక్షన్ రిపోర్టు (డీపీఆర్) రూమ్ లకు సంబంధించిన రశీదులు, భక్తులకు కేటాయించిన రూముల వివరములు,ఈ టికెటింగ్ ద్వారా రశీదు జనరేట్ చేసిన విధానాలను పరిశీలించారు. ఆమె వెంట ఏఈఓ అశోక్, సీనియర్ అసిస్టెంట్ పురాణం వంశీ మోహన్,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకులు దోహదపడాలి



**మంథని, (జనంసాక్షి) :** రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకులు దోహ దప డాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండ లంలో 65 లక్షలతో నిర్మించిన నూతన పి.ఎ.సి.ఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘం) భవనాన్ని, 79 లక్షలతో నిర్మించిన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ భవనాన్ని, కరీంనగర్ డి.సి.సి.బి చైర్మన్ రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కమాన్ పూర్ మండలంలో సహకార బ్యాంకు బ్రాంచ్ ప్రారంభించిన సందర్భంగా రైతులకు సహకార సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం లో గత సంవత్సర కాలంలో రైతు సంక్షేమం దిశగా రాజీ లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లా సహకార కేంద్రం బ్యాంక్ బ్రాంచ్ నందు డిపాజిటర్లకు, కస్టమర్లకు అన్ని రకాల సౌకర్యాలు ఉండే విధ ంగా నిర్మించడం జరిగిందని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను వారికి చేర్చేందుకు బ్యాంకులు ఉపయోగ పడతా యని అన్నారు. రైతుల సంక్షేమం దృష్ట్యా సహకార బ్యాంకులో దోహ దపడతాయని అన్నారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా కమాన్ పూర్ మండల కేంద్రం లో సహకార బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు చేశామని అన్నారు. కరీంనగర్ డి.సి.సి.బి చైర్మన్ రవీందర్ రావు మాట్లాడుతూ.. కమాన్ పూర్ మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవ నాన్ని, సహకారం బ్యాంక్ బ్రాంచ్ భవనాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని అన్నారు. కేంద్ర సహకార బ్యాంకులో 72 శాఖ లు ఉంటే 32 భవనాలు నిర్మించుకోవడం జరిగిందని,సహకార సొసైటీ ద్వా రా కూడా భవనాలు బ్యాంకుకు అద్దె ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో 70 కోట్ల నష్టం 400 కోట్ల వ్యాపారంతో ఉన్న సహకార బ్యాంకును నేడు 7200 కోట్ల వ్యాపారం, 120 కోట్ల లాభాలతో నడిచేలా అభివృద్ధి చేశామని, ప్రతి సంవత్సరం కస్టమర్లకు వాటాదారులకు బోనస్ కూడా అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, డిసిఓ శ్రీ మాల, కేడిసిసి బ్యాంకు సీఈఓ సత్యనారాయణ రావు, కమాన్ పూర్ బ్రాంచ్ మేనేజర్ సరోజన, పిఏసిఎస్ సీఈవో తిమ్మరాజు సంతోష్ కుమార్, పిఏసిఎస్ డైరెక్టర్లతో పాటు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్.ఎస్. అన్వర్, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షులుగా మేకల మారుతి యాదవ్ ప్రమాణస్వీకారం




**మంథని, (జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ రేకులపల్లి శశాంక,జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ 2025- 2026 నూతన కార్యవర్గాన్ని ముఖ్య అతిథి మరియు ఇన్స్టాలేషన్ ఆఫీసర్ ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మొర భంద్రేశం గారు ప్రమాణ స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షులుగా మేకల మారుతి యాదవ్, కార్యదర్శిగా అబ్బు కేశవ రెడ్డి, కోశాధికారిగా కొప్పుల శ్రీపాద రావు, చీఫ్ కో ఆర్డినేటర్ గా మొల్కురి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కదారి కళాధర్ రెడ్డి, దుబ్బాక సత్య రెడ్డి, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ గా డా.శరణ్య యాదవ్, ఎడ్యుకేషనల్ సర్వీస్ ఇంచార్జిగా జి.సత్యనారాయణ, మెంబర్షిప్ ఇంచార్జిగా కాటం సత్యం, మీడియా ఇంచార్జ్ గా పీవీ రావు, సోషల్ సర్వీస్ ఇంచార్జిగా టీవీ సురేష్ బాబు, క్లబ్ డైరెక్టర్ లుగా మిరియాల రాజి రెడ్డి,గంట వెంకటరమణ రెడ్డి,పున్నం మధుకర్ రెడ్డి,ఎల్లంకి రామారావు,బెల్లం శ్రీనివాస్, దొడ్డ శ్రీనివాస్, ఇ. లక్ష్మీ నారాయణ, జి. శ్రావణ్ కుమార్, గుండా శ్రీనివాస్, ఎలువక ఓదెలు,పరామకుషం శ్రీనివాస్ చారిలు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ.. పేద ప్రజలకు సేవ చేయడంలో లైన్స్ క్లబ్ ముఖ్య పాత్ర పోషిస్తుందని, సేవ చేయాలనుకునే వారికి లైన్స్ క్లబ్ ఒక మంచి వేదిక అవుతుందని తెలిపారు, నూతన కార్యవర్గానికి పలుకురు ప్రముఖుల హాజరై శు భాకాంక్షలు తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



**రాజన్న సిరిసిల్ల బ్యూరో , ఆగస్టు 11 (జనంసాక్షి)** సిరిసిల్ల పట్టణంలోని 25 వ వార్డు పద్మనగర్ లో సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. 25 వ వార్డు పూర్వ కౌన్సిలర్ కుడికాల రవి మాట్లాడుతూ ప్రత్యేకంగా చొరవ తీసుకొని లబ్దిదారులకు చెక్కులు అందేలా కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ మహేందర్ రెడ్డి తో పాటు ప్రభుత్వానికి లబ్దిదారుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. లబ్దిదారుల్లో కామిని దత్తు, రాపెల్లి అర్చన, గాజుల ఓంకార్, పొన్నం రమ్య, లింగంపల్లి మమత, గాజుల వరలక్ష్మి, దూసకమల ఉన్నారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సాయం ఏళ్ల రామ్ రెడ్డి



**ముస్తాబాద్ ఆగస్టు 11 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండలం తెర్లు మద్ది గ్రామానికి చెందిన అశోకు చిన్ననాటి స్నేహితుడు పదవ తరగతి మిత్రుడు ఆ కుటుంబానికి 31, 000 రూపాయలు, నెలకు సరిపడే నిత్యావసర సరుకులు అశోక్ కుటుంబానికి అందజేశారు, కుటుంబం నిరుపేద చిన్న పిల్లలు చాలా ధ్యానియమైన పరిస్థితుల్లో ఉన్నారు, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో సింగపూర్ రామ్ రెడ్డి, రాజయ్య ,రాజా గౌడ్, చికోడు దేవయ్య ,యాది మల్లేష్ యాదవ్ ,కుర సంతోష్ పాల్గొన్నారు

## అంబర్ పేట స్కూల్ కి సౌండ్ సిస్టం బహుకరణ బాలే ప్రవీణ్



**కథలాపూర్,ఆగస్టు 11( జనం సాక్షి )**కథలాపూర్ మండలం అంబారీపేట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈరోజు మాజీ సర్పంచ్ బాలే సుధాకర్ కుమారుడు బాలే ప్రవీణ్ 15వేల విలువ గల మ్యూజిక్ బాక్స్ కొనివ్వడం జరిగింది ఇందులో భాగంగా కథలాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జవ్వాజి రవీందర్ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది.

## మా ఊరి భూమిని కాపాడండి

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన గోధూర్ గ్రామ అభివృద్ధి కమిటీ



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11,(జనం సాక్షి)** మా ఊరి భూమిని కాపాడండి అంటూ సోమవారం నాడు గోధూర్ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని గోధూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము పక్కన ఉన్న భూమి కొంతమంది కబ్జా చేసినారు. దేవస్థానము యొక్క భూమిని 153 సర్వే నెంబర్ లో ఉన్న వారు వారి హద్దులు దాటి మా గ్రామంలో ఉన్న భూమిలోకి చొరబడడం జరిగింది మీరు సర్వే చేసి వారి హద్దులు నిర్వహించి మా గ్రామం యొక్క భూమిని కాపాడండి అని గూడూరు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల ఎంఆర్ఓ కు వినతి పత్రం సమర్పించారు.ఈ విషయమై అధికారులు స్పందించి వారం రోజుల్లో 153 సర్వే నెంబర్ గల భూమిని కొలిసి హద్దులు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గోదురు గ్రామ అభివృద్ధి కమిటి చైర్మన్ ఎడపెల్లి వెంకట స్వామి, ఉపాధ్యక్షుడు తడిసిన ప్రవీణ్, క్యాషియర్ రాధారపు రాజు, రైటర్ వల్ల కొండ శ్రీధర్ మరియు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు. 11(జనం సాక్షి)** ప్రజావాణి లో ప్రజల నుండి స్వీకరించే దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశిం చారు. ప్రజావాణికి మొత్తం 114 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులి పురుగుల మందులు అందిస్తున్న శ్రీలత



**ముస్తాబాద్ ఆగస్టు 11 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో జాతీ య నులి పురుగుల ని వారణ దినో త్స వం సం దర్భం గా విద్యా ర్థులకు నులిపురుగుల గోళికలు అందించారు, ఈ సందర్భంగా మాట్లా డుతూ విద్యార్థులు ప్రతిరోజూ పరిశుభ్రంగా చేతులు కడుక్కోవాలి స్నానం చేసి తాడిగుడ్డలు వేసుకోరాదు, ప్రతిరోజూ పరిశుభ్రంగా చేతులు కడు క్కోవాలి, విద్యార్థులకు హెల్త్ పై అవగాహన కల్పించారు, ఈ కార్యక్ర మంలో ఆశ వర్కర్లు దేవిక, ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు

## యూరియా అందుబాటులోకి తెచ్చి రైతుల కష్టాలు తీర్చాలని రైతుల ఆవేదన

**కథలాపూర్, ఆగస్టు 11 (జనం సాక్షి)** కథలాపూర్ మండలంలోని రైతుల గోసా చూడాలని యూరియా అందుబాటులో ఉంచాలనీ, ఇప్పుడు మొక్కజొన్న పంటలు పీసు జల్లు దశలో ఉందని ఇంకా నాలుగైదు రోజుల్లో యూరియా వేయకుంటే వేసిన పంటకి సగం పంట వస్తదని అలాగే వరి పొలం నాటు వేస్తే ఇరవై రోజుల్లో యూరియా వేయాలని ఇప్పుడు నాట్లు వేసి నెల రోజులు అవుతుందని అయినా యూరియా దొరకట్లేదని ఇలాగైతే అష్టకష్టాలు పడి పండించిన పంట ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఇప్పటికైనా యూరియా అందుబాటులో ఉంచి రైతుల గోస తీర్చాలని రైతుకృవేదిక జిల్లా ఉపాధ్య క్షులు బద్దం తదితరులు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు

## 31వ సారి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న మడ్డి సాయికిషోర్ గౌడ్




**సుల్తానాబాద్,ఆగస్టు 11(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా ముత్తారం గ్రామానికి చెందిన లక్ష్మి అనే పేషెంట్ కి ప్రతిమ హాస్పటల్ లో బ్రెయిన్ సర్జరీ ఉండగా వారికి అరుదైన ఓ నెగటివ్ రక్తం అవసరం అని వై కే ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా స్పందించిన సాయికిషోర్ గౌడ్ ప్రతిమ ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ లో 31వ సారి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు.ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు వై కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు కండెం సురేష్ గౌరవ అధ్యక్షులు విజేందర్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ పలువురు మడ్డిసాయికిషోర్ కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు భీమాపథకం కింద కొత్తగా దరఖాస్తు స్వీకారణ



**సుల్తానాబాద్,ఆగస్టు 11(జనంసాక్షి) :** 2025-26 సంవత్సరానికి గాను, ఆగస్టు 13, 2025న,దరఖాస్తులకు తుది గడువుగా నిర్ణయించారు.ఈ పథకం కింద రైతులకు ఎలాంటి ప్రీమియం భారం లేకుండా, దురదృష్టవశాత్తు రైతు మరణిస్తే వారి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తారు. కొత్తగా అర్హులైన రైతులు, అంటే ఇప్పటివరకు ఈ పథకంలో నమోదు కానివారు, స్థానిక ఏఈఓ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు అని ఏఈఓలు తెలిపారు.గతంలో ఈ పథకంలో ఉన్న రైతులు తమ వివరాలను సరిచూసుకొనుటకు 12 వ తేదీ. ఈ సంవత్సరం కొత్త మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది, దీని ప్రకారం ఆగస్టు 14 నుండి పథకం అమలులోకి వస్తుంది.మండలంలోని ఏఈఓలు గర్రెపెల్లి సౌమ్య,కాట్నపెల్లి పద్మ, మియాపూర్ ,చిన్నబింకుర్ ,రెబ్బల్దేవ్ పల్లి గ్రామంలో రవితేజ,చిన్న కల్వల ప్రశాంత్, సుద్దాల లో స్వప్న, రాజు కనుకుల గ్రామాల్లో రైతు బీమా నమోదు కార్యక్రమన్ని నిర్వహించారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు అందరూ త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలి



**ఎలిగేడు,ఆగస్టు 11(జనంసాక్షి) :** ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో పెద్దపల్లి నియోజకవర్గ ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణాలపై హౌసింగ్ శాఖ అధికారులతో ఎంపీడీవోలతో సమీక్ష సమా వేశం నిర్వహించి నియోజ కవర్గంలో మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లబ్ధిదా రులకు అందుబాటులో ఉంటూ ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో హౌసింగ్ శాఖ పి.డి రాజేశ్వర్,డి ఈ లు, ఎ.ఈ లు, పలువురు ఎంపిడిఓ లు దివ్య దర్శన్, శ్రీనివాస్, పద్మజ,పూర్ణ చందర్ తిరుపతి ,భాస్కర్ రావు,తదితరులు ఉన్నారు.

## హజ్రత్ సయ్యద్ షా జలాల్ బుకారి ఉర్సు ఉత్సవాలు



**బోధన్, ఆగస్టు 11 ( జనంసాక్షి ) :** బోధన్ లో హాజ్రత్ సయ్యద్ శా జలాల్ బుకారీ దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని పురాతన ఏండ్ల చరిత్ర కలిగిన రెంజల్ బేస్ లోని హాజ్రత్ సయ్యద్ శా జలాల్ బుఖారీ దర్గా ఉర్సు ఉత్సవాలను ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఇందులో భాగంగా దర్గాకు వచ్చే రహదారిలో ఏర్పాటు చేసిన స్వాగత తోరణాలకు ఎంఐఎం జిల్లా అధ్యక్షులు ఫయాజుద్దీన్, పట్టణ అధ్యక్షులు మీర్ ఇలియాజ్ అలీ, ఉత్సవ కమిటీ ప్రతినిధులు అహ్మద్ బిన్ మోసిన్, హాజీ బిల్డర్ తదితరులు ప్రారంభించారు. రాత్రి దర్గా ముత్తవలి ఇంటినుంచి చాదర్ ను ఊరేగింపుగా దర్గాకు తెచ్చి, సోమవారం తెల్లవారు జామున దర్గాపై అలంకరించారు. ఈ ఉర్సు ఉత్సవాలకు పక్క రాష్ట్రలు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ ప్రతినిదులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## మెరుగైన రవాణా సదుపాయాలతోనే గ్రామాల అభివృద్ధి



**సుల్తానాబాద్,ఆగస్టు 11(జనంసాక్షి) :** మండలం లోని, కదంబాపూర్ గ్రామంలోని రాజీవ్ నగర్ నుండి కాల్వ శ్రీరాంపూర్ రహదారి వరకు రూ.1 కోటి 50 లక్షల సీఆర్ఆర్ గ్రాంట్ నిధులతో నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు, మాట్లాడుతూ మెరుగైన రవాణా సదుపాయాలు ఉంటేనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కదంబాపూర్ గ్రామంలోని రాజీవ్ నగర్ నుండి కాల్వ శ్రీరాంపూర్ ఆర్అండ్ బీ రహదారి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే విజయరమ ణారావు శంకుస్థాపన చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లను అనుసంధానం చేయడం ద్వారా గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్నట్టు చెప్పారు. నెలరోజుల్లోగా ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతేకాకుం డా,కదంబాపూర్ లోని వివేకానంద విగ్రహం నుండి కనుకుల చౌరస్తా వరకు బిటి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు చేసినట్టు తెలిపారు. త్వరలోనే ఈ రోడ్డు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే విజయరమ ణారావు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలక సతీష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు తన నాయక్,దామోదర్ రావు, దన్ నాయక్ శ్రీనివాసరావు,పన్నాల రాములు, మాజీ సర్పంచ్ కోడెం అజయ్, గొల్లపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బండారి రమేష్, ముద్దసాని సురేష్ రెడ్డి, కడారి సునీల్, మాజీ సర్పంచ్ కోడి కనకయ్య, ఆరేపల్లి అమర్, మూల సత్యం,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు, గోస్కుల కొమురయ్య, గోస్కుల సది,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# టెక్నాలజీ తోనే ఉజ్వల భవిష్యత్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (జనం సాక్షి)** ప్రభుత్వ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశం పొంది ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ విద్యార్థులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ మరియు ఐటిఐ కళాశాలల ప్రిన్సిపాల్ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో అడ్మిషన్ల పెంపు పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంప్రదాయ ఐటిఐ ట్రేడ్స్ తో పాటు ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ ఏటీసీలోని నైపుణ్య ఆధారిత కోర్సులలో అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని ఆయా కోర్సుల ద్వారా యువత త్వరగా ఉపాధిని మరియు ఉద్యోగ అవకాశాలను పొందే అవకాశం అత్యధికంగా ఉన్నందున జిల్లాలోని అధిక మంది విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరేలా విశృత ప్రచారం కల్పించాలని అన్నారు. గ్రామస్థాయిలలో పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామస్థాయి అధికారుల సహకారంతో విద్యార్థులకు ఏటిసి కేంద్రాల గురించి తెలియజేసి వాటిలో చేరేలా ప్రోత్సహించాలని జిల్లా పంచాయతీ అధికారి మురళిని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధి మరియు శిక్షణ శాఖా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటిఐ అడ్వాన్సడ్ టెక్నాలజీ సెంటర్ బిచ్కుంద, తాడ్వాయి మరియుఎల్లారెడ్డి లోని అడ్వాన్సడ్ టెక్నాలజీ సెంటర్ లలో వాక్ ఇన్ అడ్మిషన్ల ప్రారంభమాయ్యాయనివిద్యార్థులు 2025 ఆగస్టు 6 నుండి 2025 ఆగస్టు 28 వరకు ప్రతిరోజూ ఉదయం 11:00 గం.ల నుండి మధ్యాహ్నం 01:00 వరకు మీ యొక్క ఒరిజినల్ పత్రాలతో ఆయా ఐటిఐ. ఏటిసిలకు హాజరై సీటు పొందాలని అన్నారు.10 వ తరగతి ఉతీర్ణత కల్గిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, స0ప్రదాయ ఐటిఐ ట్రేడ్స్ తో పాటు ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన అడ్వాన్సడ్ టెక్నాలజీ సెంటర్స్ లోని నైపుణ్యధారిత కోర్సులలో"అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయి. ఇవి 1.వర్చ్యువల్ ఎనాలిసిస్ అండ్ డిసిజ్నేర్, 2. సి యాన్ సి మేశినింగ్ టెక్నీషియన్ , 03.ఇంజనీరింగ్ డిజైన్ టెక్నిశియన్, 04. ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మనుఫచ్చురింగ్ టెక్నిశియన్, 05. మనుఫచ్చురింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నిశియన్, 06. మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన డాక్యూమెంట్లతో ఎస్. ఎస్. సి. సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ, స్టడీ సర్టిఫికెట్స్, ఆధార్, ఫోటోలు మరియు నాలుగు సెట్లు జిరాక్స్ కాపీలు తీసుకోని సంబంధిత ఐటిఐలకు నేరుగా హాజరు అయ్యి అడ్మిషన్ పొందవచ్చని అన్నారు. ఈ మీటింగులో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సిహెచ్ ప్రభుదాస్, ప్రిన్సిపల్ కన్వీనర్ జి ప్రమోద్, తాడ్వాయి ప్రిన్సిపల్ ఎఫ్ఎసి జి కనకయ్య, ఈ మీటింగ్ కి హాజరు కావడం జరిగింది.

# సోలార్ వాటర్ ప్లాంట్‌కు భూమి పూజ



**చొప్పదండి ,ఆగస్టు 11 (జనం సాక్షి):**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టనున్న 1 మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ ను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని ప్రప్రథమంగా చొప్పదండి సొసైటీ ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందని చెప్పారు. అలాగే ఈ ప్లాంట్ యొక్క వివరాలను నాబార్డ్ డీడీఎం జయప్రకాష్ ఎమ్మెల్యే కి వివరించారు. ఈ ప్లాంట్ ద్వారా రోజుకి 4,500 యూనిట్ల కరెంటు ఉత్పత్తి అవుతుందని ఉత్పత్తి అయిన కరెంటును ప్రత్యేక లైన్ ద్వారా చిట్యాలపెల్లిలోని సబ్ స్టేషన్కు పంపించడం జరుగుతుందని దీని ద్వారా సంఘానికి సంవత్సరానికి 50 లక్షల ఆదాయం సమకూరుతుందని చెప్పారు. ఎమ్మెల్యే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు నాబార్డ్ ద్వారా ఇంకా ఏమేమి పథకాలు అందిస్తున్నరో నాబార్డ్ %ణణవీ% ను అడిగి తెలుసుకున్నారు. కొడిమ్యాల మండలంలోని సహకార సంఘాలకు గోదాములు మంజూరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, డిసిసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు రాజిరెడ్డి ,మల్లయ్య,తిరుపతిరెడ్డి ,బాలయ్య, మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, పద్మ, ఆనంద రెడ్డి, కార్యదర్శి కళ్యెం తిరుపతిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకులు ఉపయోగపడాలి



**గోదావరిఖని, జనంసాక్షి:** రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకులో ఉపయోగ పడాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు కోరారు.సోమవారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు కమాన్‌పూర్ మండలంలో 65 లక్షలతో నిర్మించిన నూతన పి.ఎ.సి.ఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) భవనాన్ని,79 లక్షలతో నిర్మించిన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ భవనాన్ని, కరీంనగర్ డి.సి.సి.బి చైర్మన్ రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ శ్రీహర్షలతో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కమాన్‌పూర్ మండలంలో సహకార బ్యాంకు బ్రాంచ్ ప్రారంభించిన సందర్భంగా రైతులకు సహకార సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో గత సంవత్సర కాలంలో రైతు సంక్షేమం దిశగా రాజీ లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు.జిల్లా సహకార కేంద్రం బ్యాంక్ బ్రాంచ్‌లో డిపాజిటర్లకు, కస్టమర్లకు అన్ని రకాల సౌకర్యాలు ఉండే విధంగా నిర్మించడం జరిగిందని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను వారికి చేర్చేందుకు బ్యాంకులు ఉపయోగ పడతాయని అన్నారు.రైతుల సంక్షేమం దృష్ట్యా సహకార బ్యాంకులో దోహదపడతాయని అన్నారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా కమాన్ పూర్ మండల కేంద్రం లో సహకార బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు చేశామని అన్నారు. కరీంనగర్ డి.సి.సి.బి చైర్మన్ రవీందర్‌రావు మాట్లాడుతూ కమాన్‌పూర్ మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని,సహకారం బ్యాంక్ బ్రాంచ్ భవనాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని అన్నారు.కేంద్ర సహకార బ్యాంకులో 72 శాఖలు ఉంటే 32 భవనాలు నిర్మించుకోవడం జరిగిందని,సహకార సొసైటీ ద్వారా కూడా భవనాలు బ్యాంకుకు అద్దె ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో 70కోట్ల నష్టం 400 కోట్ల వ్యాపారంతో ఉన్న సహకార బ్యాంకును నేడు 7200 కోట్ల వ్యాపారం, 120 కోట్ల లాభాలతో నడిచేలా అభివృద్ధి చేశామని, ప్రతి సంవత్సరం కస్టమర్లకు వాటాదారులకు బోనస్ కూడా అంది స్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయగౌడ్,ఆర్.డి.ఓ.సురేష్,తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ స్టవ్ సిలిండర్ల రిపేరు షాపుల్లో ఆకస్మిక తనిఖీలు



**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ఆదేశాల మేరకు గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి సిబ్బందితో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లక్ష్మీనగర్‌లో కొంతమంది గ్యాస్ స్టవ్ సిలిండర్ల రిపేరు పేరుతో షాప్‌లలో పెద్ద గ్యాస్ సిలెండర్ నుంచి చిన్న సిలెండర్‌లలో గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్నారు. సమాచారం మేరకు ప్రజాభద్రత చర్యలలో భాగంగా గోదావరిఖని లక్ష్మీనగర్‌లోని అన్ని గ్యాస్ స్టవ్, సిలిండర్ వస్తావులకు సంబంధించిన షాపులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ కొంతమంది షాపు యజమానులు, కొంతమంది వ్యక్తులు అక్రమార్జనకు అలవాటుపడి చట్ట విరుద్ధంగా పెద్ద సిలిండర్‌లను గ్యాస్ రిపేర్‌షాపు యజమానులకు అమ్మడం, అట్టి గ్యాస్‌ను షాప్ యజ మానులు చిన్న సిలిండర్లలోకి..ఎలక్ట్రిక్ డిసి మోటార్ల ద్వారా పైపులు బిగించి కార్లలో గ్యాస్ రీఫిలింగ్ చేయడం జరుగుతుందన్నారు.అలా గ్యాస్ నింపే క్రమంలో కొద్దిరోజుల క్రితం గ్యాస్ సిలిండర్ నుండి మంటలు రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారని, కొంతమంది వెంటనే స్పందించడంతో మంటలు ఆర్పగలి గారని..లేకుంటే పెద్ద ప్రమాదం జరిగేది అన్నారు.చట్ట విరుద్ధంగా సిలిండర్‌ల నుంచి గ్యాస్ రీఫిలింగ్ చేయడం నేరం..వారికి సిలెండర్‌లు అమ్మి సహకరించిన వారు కూడా నేరస్తులుగా పరిగణించబడతారని పేర్కొన్నారు.ప్రజలు నివాసం.. రద్దీగా ఉండే ప్రాంతాల్లో..షాప్‌లలో నింపి ఉన్న గ్యాస్ సిలెండర్స్ నిల్వచే యడం ప్రమాదకరం. వాటిని గ్యాస్ గోదాంలలోనే ఉంచాలి.గ్యాస్ స్టవ్, సిలెండర్ షాప్‌లలో రీఫిల్లింగ్ చేయడం అనేది ప్రమాదక రం.ఇలాంటి చట్ట విరుద్ధమైన పనులు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ప్రజాభద్రతకు, జీవనానికి భంగం కలిగించే విధంగా భవిష్యత్తులో చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడకుండా, ప్రవర్తించకూడదని ముందస్తు చర్యలలో భాగంగా గ్యాస్ స్టవ్‌లు, సిలిండర్లు రిపేరు చేసే యజమాలను అందులో పనిచేసే వారిని బైండ్‌వర్ చేయడం జరిగిందని సిఐ తెలిపారు.

## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ఎంపీపీ ఎస్ మల్లాపూర్



**మల్లాపూర్, ఆగస్టు11 (జనంసాక్షి):** జాతీయ నులిపు రుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రైమరీ స్కూల్ మల్లాపూర్ లో డాక్టర్ వాహిని వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ గోళీలు నట్టల నివారణ కొరకు ముందస్తుగా వేయడం జరిగింది అలాగే డాక్టర్ వాహిని మాట్లాడుతూ తినే ముందు తిన్న తర్వాత చేతులు నులిపురుగులు చేరకుండా శుభ్రం చేసుకోవాలని చెప్పారుఈ కార్యక్ర మంలో దామోదర్ రెడ్డి ఎంఈఓరామ్మోహన్ సిహెచ్ఓ శకుంతల సూపర్వైజర్‌మరియు పాఠశాల అధ్యాపకులు పిల్లలు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ అరెస్టును ఖండించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, వాయినాడు ఎంపీ ప్రియాంక గాంధీ ని, ఇతర ఎంపీలను బిజెపి ప్రభుత్వం నిరంకుశంగా, అప్రజస్వామికంగా అరెస్టు చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు. పార్లమెంటు నుండి ఎలక్షన్ కమిషన్ కార్యాలయం వరకు పార్లమెంట్, రాజ్యసభ ఎంపీలు శాంతియుతంగా నిరసన తెలుటకు వెళ్తున్న వారిని అరెస్టు చేయడం బాధాకరం అన్నారు. రాహుల్ గాంధీ లేవనెత్తినటువంటి అన్యాయమైన ఎన్నికల విధానాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రతి పౌరుడి గొంతును కాపాడడానికి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఆల్ ఇండియా కాంగ్రెస్ నాయకులతో తెలంగాణ కాంగ్రెస్ భుజం భుజం కలిపి నడుస్తుందని స్పష్టం చేశారు.

# మాట నిలబెట్టుకున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

## ఇస్కాన్ కు నాలుగు ఎకరాలు కేటాయింపు



**ఎడపల్లి, ఆగస్టు 11 ( జనంసాక్షి ) :** ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాడనే నమ్మకాన్ని మరో సారి రుజువు చేశారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి. గత నెలలో జరిగిన శ్రీకృష్ణుని జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన రథయాత్రలో భాగంగా ఇస్కాన్ బోధన్ కమిటీ పిలుపుమేరకు వచ్చిన సుదర్శన్ రెడ్డి ఇస్కాన్ భక్తులు ప్రజల సమక్షంలో ఇస్కాన్ కోసం నాలుగు ఎకరాల భూమిని కేటాయిస్తానని ఇందుకు సంబంధించిన అన్ని వ్యవహారాలను తానే చూసుకుంటానని స్పష్టం చేశారు. అన్నమాట ప్రకారం సోమవారం బోధన్ నిజామాబాద్ రహదారికి ఆనుకొని కోట్లాది రూపాయలు విలువ చేసే నాలుగు ఎకరాల భూమిని ఇస్కాన్ సంస్థకు అందించ డంతోపాటు పనులను ప్రారంభించేందుకు భూమి పూజ సైతం చేశారు. గత ఎమ్మెల్యేలు మాదిరిగా మాట ఇచ్చి మరిచిపోకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటూ దానిని సాకారం చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ఇస్కాన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విఠల్, రాష్ట్ర అగ్రికల్చర్ డైరెక్టర్ గడుగు గంగాధర్, టిపిసిసి కార్యదర్శి నగేష్ రెడ్డి, టిపిసిసి డెలికేట్ గంగాశంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఏ విష్ణువర్ధన్ రెడ్డి, ఎడపల్లి సహకార సంఘం చైర్మన్ పోల మల్కారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బిల్ల రామ్మోహన్, మాణిక్ ఎల్లయ్య యాదవ్, ఇస్కాన్ ప్రతినిధులు కేశవ కరుణానిధి దాస్, యాదవపతి గోవింద దాస్, నర్సింలు, తిమ్మన్న, శివరాం, గంగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ మహేంద్ర 18వ వర్థంతి సభను జయప్రదం చేయండి



**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణిలో పది శాతం లాభాల్లో వాటా హక్కు సాధించిన మహానేత, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) మాజీ అధ్యక్షులు, ప్రపంచ కార్మిక సంఘాల మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కే.ఎల్. మహేంద్ర 18వ వర్థంతి సందర్భంగా ఆగస్టు 12న ఉదయం 7 గంటలకు ఆర్జీ–వన్ ఏరియాలోని గనులు, డిపార్ట్మెంట్‌లపై సాయంత్రం 5 గంటలకు గోదావరిఖని భాస్కర్‌రావుభవన్‌లో వర్థంతి సభ ఏఐటియుసి ఆర్జీ–వన్ బ్రాంచి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని ఎఐటీయూసీ ఆర్‌జీ–1 బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోచం తెలిపారు.సింగరేణి కార్మిక సోదరులు, సిపిఐ,ఏఐటియుసి ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పేర్కొన్నారు.

# విద్యార్థులకు నులిపురుగుల మాత్రల పంపిణీ



**మల్లాపూర్ ఆగస్టు11 (జనంసాక్షి)** మండలంలోని సాతారం ప్రైమరీ హైస్కూల్లో జాతీయ నులి పురు గుల నివారణ దినోత్సవం సంద ర్భంగా ప్రాథమిక పాఠశాల సాతా రంలో వైద్య సిబ్బంది హేమలత, రవీందర్ ఆధ్వర్య ంలో విద్యారు ్థలకు ఆల్బెం డజోల్ మాత్రలు చేశారు. ఈ సందర్భంగా ఏఎ న్ఎం హేమలత మాట్లాడుతూ 1–19 సంవత్సరాల మధ్య వయస్సు గల పాఠశాల వయస్సు గల పిల్లలందరికీ పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాల వేదిక ద్వారా వారి మొత్తం ఆరోగ్యం, పోషక స్థితి, విద్యకు ప్రాప్యత మరియు జీవన నాణ్యతను మెరుగుపరచడం ద్వారా నులిపురుగులను తొలగించడం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ లక్ష్యం అని వివరించారు. కార్యక్రమం లో ప్రధానో పాధ్యాయులు అంబటి భూమేశ ్వర్, అపర్ణ, రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు...

## సంగం సహకార సంఘం చైర్మన్, డైరెక్టర్ల మూకుమ్మడి రాజీనామా

బోధన్, ఆగస్టు 11 ( జనంసాక్షి ) : బోధన్ మండలం సంగం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ ముత్తిరెడ్డి, డైరెక్టర్లతో సహా సోమవారం ముకుమ్మడి రాజీనామాలు చేశారు. అయితే వీరి రాజీనామాకు ముఖ్య కారణం రైతులకు యూరియా మరియు కాంప్లెక్స్ ఎరువులు అందకపోవడం అనే ఆరోపణలు వినిపిస్తుండగా అదేవిధంగా గతంలో సహకార సంఘంలో జరిగిన కుంభకోణాల మూలంగ సహకార సంఘం ఆర్థిక సంక్షోభంకు గురి అయి లావాదేవీలు స్తంభించిపోయి సహకార సంఘంకు రావలసిన ప్రభుత్వ రాయితీలు, ఎరువులు రాకపోవ డంతోనే సంఘం చైర్మన్, డైరెక్టర్లు ముకుమ్మడి రాజీనామా చేసినట్లు సమాచారం. ఏది ఏమైనా జిల్లాలో వివిధ కారణాలతో చైర్మన్, డైరెక్టర్లు మూకమ్మడి రాజీనామా చేసిన తొలి సహకార సంఘంగా సంగం సహకార సంఘం రికార్డు గుర్తింపు సాధించిందని చెప్పవచ్చు.

# గంజాయి పై ఉక్కు పాదం



**మంథని, (జనంసాక్షి) :** గంజాయి రవాణా పై ఉక్కు పాదం మోపుతామని గోదావరిఖని ఏసిపి మరత రమేష్ అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా మంథని లో గంజాయి తరలిస్తున్న ఐదుగురిని పోలీసులు పట్టుకున్నారు. ఇందులో ఇద్దరు మైనర్లు కాగా ముగ్గురు యువకులు ఉన్నారు. మహారాష్ట్ర లోని సిర్వోంచ నుండి ముగ్గురు యువకులు, మంథని చెందిన మరో ఇద్దరు మైనర్ యువకులను ప్రోత్సహించి గంజాయి రవాణా చేపిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు మంథని మండలం ఎక్లాస్పూర్ గాడుదలగండి గుట్టపై మాటు వేసి ద్విచక్ర వాహనం పై 2.23 కిలోల గంజాయిని తరలిస్తుండగా మైనర్ బాలురను పట్టుకొని విచారించగా గంజాయి ముటాగుట్టు రట్టయింది, వారి వద్ద నుండి ఒక ద్విచక్రవాహనం, రెండు కత్తులు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచినట్లు ఏసిపి తెలిపారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఏసిపి రమేష్ మాట్లాడుతూ..ఈ కేసులో మైనర్లు మారణాయుధాలతో, అక్రమ గంజాయి రవాణా చేయడం కొత్తగా ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలపై రోజులో కొన్ని నిమిషాలైనా పిల్లల కోసం కేటాయించి వారిని అదుపులో ఉంచుకోవాలని లేదు ఎడల వారి పిల్లల ప్రవర్తనపై తమకు సమాచారం అందిస్తే ఆ పిల్లలను కౌన్సిలింగ్ నిర్వహించి చెడు అలవాట్లకు దూరంగా ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామని పిలుపునిచ్చారు.

## బీర్కూర్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 11 (జనం సాక్షి)** :కామారెడ్డి జిల్లా బీర్కూర్ గ్రామం బాజన్ చెరువులో ఒక గుర్తు తెలియని మగ శవం దొరికింది. ఇట్టి శవం యొక్క ఆనవాలు వయస్సు : 45 నుండి 50 సంవత్సరాలు, ఎత్తు: అందాజా 5.5 ఫీట్లు, రంగు: చామ చాయబట్టతల కలదు. దుస్తులు : పసుపు,ఆరెంజ్ రంగు చొక్కా నలుపు రంగు పాయింట్ .మెడలో నల్లటి దారం మరియు నడుముకు ఎర్రని మొలతాడు ఉన్నాయి. కావున ఇట్టి గుర్తుతెలియని మగ శవాన్ని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే లేదా శవానికి సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే స్టేషన్ హౌస్ ఆఫీసర్ పోలీస్ స్టేషన్ బీర్కూర్ గారికి సమాచారం ఇవ్వగలరు

## రైతు బీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ ఏఈఓ లావణ్య



**మల్లాపూర్, ఆగస్టు11 (జనంసాక్షి)**కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు తప్పనిసరిగా రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు (14-08-1966 నుండి 14-08-2007 మధ్య జన్మించినవారు) కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులు.ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి05-06-2025 లోపు కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డుతో కూడిన దరఖాస్తు ఫారాన్ని సమర్పించాలి. మల్లాపూర్ మండలంలో కొత్తగా 631 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ అయ్యాయి. వీరిలో అర్హులైన రైతులందరూ వెంటనే దరఖాస్తు చేసుకోవాలని చివరి తేదీ ఆగస్టు 13 అని సూచిం చారు .ఇప్పటికే పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న రైతులు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. రైతు బీమా ఎల్ఐసి ఐడి కలిగి ఉన్న రైతులు తమ వివరాల్లో ఏమైనా సవ రణలు చేసుకోవాలనుకుంటే, ఈ నెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.మరిన్ని వివరాల కోసం రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారుల ను సంప్రదించాలనీ సూచించారు.

## ఘనంగా ఈశ్వరుడి విగ్రహ ప్రతిష్టాపన



**నిజంసాగర్ ఆగస్టు 11 (జనంసాక్షి** నిజంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన శివుడి గుడి లో సోమవారం నాడు విగ్రహాన్ని ప్రతిష్టించారు. మల్లూరు గ్రామానికి చెందిన ఎరుకలి నరసయ్య సత్యవ్వ దంపతులు శివుని మీద భక్తితో ఆలయాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా ఉదయం వేద బ్రాహ్మణులచే ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టాపన జరిపించారు. అనంతరం హోమం నిర్వహించారు. దాతల సహకారంతో ఆల యం వద్ద మహాన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు ఆలయం వద్దకు భారీగా చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బుడ్మే శ్రీనివాస్, బుడిమే ప్రవీణ్, బండారి రాజు, జంగ మహేష్, ఎరుకల సాయిరాం, కురుమ మల్లేష్, గుల నాగరాజు, కురుమ బీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (జనం సాక్షి)** నులిపురుగుల నివారణకు 1 నుండి 19 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ దినోత్సవం 2025 సంవత్సరంకు కామారెడ్డి జిల్లాలో అన్ని పాఠశాలల లో మరియు అంగన్వాడీ పాఠశాల లలో, ఇంటర్మీడియట్ కళాశాలలో ఒకటి నుంచి 19 సంవత్సరాల పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు ఆల్బెండజోల్ లను వేశారు, ఈ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కామారెడ్డి మండలం దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రలు వేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలందరూ నులి పురుగుల నివారణ మాత్రలు వేసుకుని నులిపురుగుల వల్ల సంభవించు రక్తహీనత, ఆకలిలేమి, మానసిక మరియు ఆరోగ్య పరంగా ఎదుగుదల వంటి వ్యాధుల నుండి దూరంగా ఉండి విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఒకటి నుంచి 19 సంవత్సరాలు గల పిల్లలందరూ ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు, ఈరోజు నులి పురుగుల నివారణ మాత్రలు వేయించుకొని వారు ఈ నెల ఆగస్టు 18 వ తారీఖున వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి చంద్రశేఖర్, జిల్లా విద్యాశాఖ అధికారి, రాజు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రభు కిరణ్, విద్యా జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి , మండల విద్యాశాఖ అధికారి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బోర్గాం(పీ)లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 11 (జనం సాక్షి) :**నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం బోర్గాం(పీ) గ్రామంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీలు జరిపారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ (పల్లె దవాఖాన), శాఖా గ్రంథాలయం, సొసైటీ ఎరువుల గిడ్డంగిని తనిఖీ చేశారు. పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్, సిబ్బంది హాజరును పరిశీలించారు. ఈ హెల్త్ సెంటర్ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీస్తూ, రికార్డులను తనిఖీ చేశారు. ఇమ్యునైజేషన్, ఏ.ఎన్.సీ చెకప్ లు, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్, ఆరోగ్య శిబిరాల నిర్వహణ తదితర సేవలను ప్రజలు సదివినియోగం చేసుకునేలా చూడాలని హితవు పలికారు. హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టే ఆరోగ్య శిబిరాలు, ఇతర వైద్య సేవా కార్యక్రమాల గురించి ముందస్తుగానే ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరికైనా సీజనల్ వ్యాధులు సోకితే తగిన చికిత్సలు అందిస్తూ, ఇతరులకు సోకకుండా పరిసర ప్రాంతాలను ఫాగింగ్ జరిపించాలని అన్నారు. కాగా, హెల్త్ సెంటర్ కు నూతన భవనం మంజూరైనందున, త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం కలెక్టర్ హెల్త్ సెంటర్ పక్కనే నిర్వహిస్తున్న శాఖా గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. తాత్కాలిక భవనంలో ఇరుకిరుకు గదులలో లైబ్రరీ కొనసాగుతుండడాన్ని గమనించి, సమీపంలోనే మరో భవనంలో దీనిని మార్చాలని, పాఠకులకు అనువుగా ఉండేలా చూడాలని జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డిని ఆదేశించారు. లైబ్రరీలో సమయ పాలన విధిగా పాటించాలని, అన్ని రకాల పత్రికలు, పుస్తకాలు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం కలెక్టర్ సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను సందర్శించి, ఎరువుల స్టాక్ పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటి వరకు ఎలాంటి కొరత ఏర్పడలేదని సొసైటీ నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాగా, ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును అందరికీ కనిపించేలా ఎరువుల విక్రయ కేంద్రాల బయట ప్రదర్శించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.

# ఎమ్మెల్యేను కలిసిన మల్లూరు గ్రామస్తులు



**నిజాంసాగర్ ఆగస్టు 10 (జనం సాక్షి)** నిజాంసాగర్ మండలం లోని మల్లూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నాడు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మణరావు గారిని మల్లూరు గ్రామస్తులు జుక్కల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మల్లూరు గ్రామ శివారులోని సర్వే నంబర్ 765లో ఉన్న రైతుల యొక్క భూ సమస్యను పరిష్కరించవలసిందిగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. అలాగే మల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుండి మల్లూరు తండా బీటీ రోడ్డు వరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణం. అలాగే ఏటిగడ్డ వద్ద గల సూది రెడ్డి రామ్ రెడ్డి వ్యవసాయ పొలం వద్ద మాంజీర నదిపై హైలేవర్ బ్రిడ్జిని నిర్మించవలసిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా మల్లూరు తాండ రోడ్డు నుండి పల్లె శివారు లో గల వ్యవసాయ భూముల ప్రాంతానికి వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్న మాసిరెడ్డి చెరువు కాలువపై వంతెన నిర్మాణం, మల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం చేయవలసిందిగా వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను త్వరలో పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఒంటరి శ్రీనివాస్ రెడ్డి, బుడిమి శ్రీనివాస్, పెద్ది అంజయ్య, నాగంపల్లి కృష్ణ, బి శ్రీధర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి..డ్రగ్స్ మత్తుపదార్థాలను గుట్కాను నిషేధించాలి



**రామగుండం, జనంసాక్షి:**స్థానిక అంతర్గాం అంబేద్కర్ చౌక్ వద్ద ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గంజాయి..డ్రగ్స్..మత్తుపదార్థాలు..గుట్కా వెంటనే అరికట్టాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం అంతర్గాం ఎస్ఐకి వినతీపత్రం అందించారు. ఈ సందర్భంగా పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు పెండ్యాల రమేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యువత మత్తుకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ గంజాయి మాఫియా విచ్చలవిడిగా గ్రామాలను సైతం వదలకుండా చదువుకునే విద్యార్థుల నుండి వృద్ధులను వదలకుండా మత్తుకు అలవాటు చేస్తున్నారు దీనితో వారి కుటుంబం జీవితాలు చిన్నభిన్నం అవుతున్నాయి. నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. మండలంలో క్రమంగా విస్తరిస్తున్నాయి. వీటిని అరికట్టడానికి ఇప్పటికే పోలీస్ అధికారి వివిధకార్యక్రమాలు చేపట్టారు. వారిని అభినందిస్తున్నామన్నారు. ఇంకా సంబంధిత శాఖలు ప్రభుత్వ ప్రత్యేక బృందాలు నిలబెట్టి అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా కార్యదర్శి బండి అశోక్, జిల్లా ఉపాధ్యకుడు కట్ట తేజేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి కొట్టే తిరుపతి,సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న,సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజా పంథా జిల్లా నాయకులు ఆడేపు శంకర్, గూడూరు వైకుంఠం పాల్గొనారు.

# గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో సామాజిక చేకూర్పు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (జనం సాక్షి)**సోమవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో సామాజిక చేకూర్పు నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు విభిన్న ప్రతిభావంతుల సంఘాలు మరియు కిశోర బాలికల సంఘాలు ఏర్పాటుపైన శిక్షణ కార్యక్రమము కామారెడ్డిలోని కళాభారతిలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో హాజరైనటువంటి 22 మండలాల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు మరియు గ్రామ సంఘాల క్లస్టర్ కోఆర్డినేటర్లను మండల సమాఖ్య ప్రతినిధులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మిగిలిపోయిన సంఘాలలో చేరినటువంటి నాలుగు రకాలు మొదటిగా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు సంఘాల్లో చేరకుండా మిగిలిపోయిన పేద మహిళలను అందరిని సంఘాలలో చేర్పించాలని చెప్పడం జరిగింది. అలాగే 60 సంవత్సరాలు నిండిన వృద్ధ మహిళలను వృద్ధుల సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది. మరియు 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు వయసు ఉన్న కిశోర బాలికలకు కిషోర్ బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలని చూపించడం జరిగింది. అలాగే విభిన్న ప్రతిభవంతుల సంఘాలు తయారు చేయాలని సూచించడం జరిగింది. కొత్తగా సంఘాలలో చేరడం ద్వారా పొందేటువంటి లబ్ధిని మరియు లాభాలను వారికి తెలియజేసి సంఘాలుగా తయారు చేయాలని దీని ద్వారా వారి ఆర్థిక మరియు సామాజిక జీవన విధానంలో మార్పులు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని అందరి ఏపిఎమ్ లకు సీసీలకు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్,గ్రామీణ పేదరిక నిర్మూలన డిఆర్డిఓ సురేందర్, అడిషనల్ డిఆర్డిఓ విజయలక్ష్మి, డీపీఎం శ్రీనివాస్, డిపిఎం సాయిలు, ఫామ్ డి పి యం సురేష్, సోషల్ సెక్యూరిటీ డిపిఎం శోభ, ఫైనాన్స్ డిపిఎం రాజయ్య, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్ ఎక్కిన రైతులు



**వీణవంక ఆగస్టు 11(జనం సాక్షి) .** వీణవంక సొసైటీ ఆధ్వర్యంలో వీణవంక మండలంలోని రైతులందరూ నర్సింగాపూర్ లోని సొసైటీ గోదాం వద్దకు వస్తుండడంతో మండల రైతులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సోమవారం సొసైటీ గోదాంకు 450 యూరియా బస్తాలు రాగా సుమారు 600 మంది రైతులు యూరియా బస్తాల కొరకు అక్కడికి వచ్చారు. రైతులందరూ ఈనెల 9 తేదీన యూరియా బస్తాల కొరకు లిస్టు రాసిన రైతులకు మాత్రమే యూరియా ఇస్తామని కొత్తగా యూరియా బస్తాలు కావాల్సినవారు రైతులు వీణవంక సొసైటీ వద్దకు వెళ్లి సొసైటీ అధికారుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పగా రైతులు అగ్రహించి రైతులు యూరియా కోసం రోజుల తరబడి ఎదురు చూడవలసి వస్తుందని రైతులు జమ్మికుంట కరీంనగర్ నర్సింగాపూర్ ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో చేపట్టారు. రైతులు మాట్లాడుతూ ఇప్పటికైనా సొసైటీ చైర్మన్,వ్యవసాయ అధికారులు స్పందించి వెంటనే రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. అనంతరం సొసైటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి కు ఫోన్ ద్వారా వివరణ కోరగా రైతులకు సరిపడే యూరియా రైతులకు అందేలాగా ఉన్నత అధికారులకు మాట్లాడి రైతులకు యూరియా అందేలా కృషి చేస్తామని రైతులు ఆందోళన చెందవద్దని రైతులకు చివరి పంట వరకు యూరియా అందిస్తామని అన్నారు. మండల రైతులు కొంతమందికి బస్తాలు అందే విధంగా కాకుండా తోటి రైతులకు యూరియా బస్తాలు అందే విధంగా రైతులు సహకరించాలని వారన్నారు. రైతులే మాకు ముఖ్యమన్నారు.

# గురుకుల విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందుల పంపిణీ



**గంభీరావుపేట ఆగస్టు 11(జనం సాక్షి):** గంభీరావుపేట మండల లోనీ నర్మల గురుకుల పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు. 19 సంవత్సరాల వయసుగల విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు అందజేశారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి మందులు అత్యంత ఆవశ్యకమైన వని కళాశాల ప్రిన్సిపాల్ సృజ ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సృజనతో పాటు, జెవిపి సరిత, అరుణ, అఖిల్, పవిత్ర, ఏఎన్ఎంలు శిరీష, రమాదేవి ఆశా వర్కలు పాల్గొన్నారు.

# నెల 12న రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్లు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (జనం సాక్షి)**ఈనెల 12వ మంగళవారం రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ మరియు కమిషనర్లు కలెక్టరేట్ లో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ జి చంద్రశేఖర్ రెడ్డి, స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్లు శ్రీనివాసరావు, మోహిసిన పర్వీన్, దేశాల భూపాల్, అయోధ్య రెడ్డి, వైష్ణవి మెర్ల లు ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ చేరుకొని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులతో సమావేశమవుతారని, ఆర్టిఐ కేసుల గురించి ప్రొజెక్టర్ ద్వారా వివరిస్తారని తెలిపారు. తర్వాత ఆర్టిఐ కంప్లైంట్స్ పై సంబంధిత పిఐఓలతో హియరింగ్ నిర్వహిస్తారని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

# డిప్యూటీ సీఎం భట్టి..రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయ హస్తం కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, జనంసాక్షి:** హైదరాబాద్ ప్రజాభవన్‌లో నిర్వహించిన రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయ హస్తం కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ పాల్గొ న్నా రు. ఈ కార్య్ర కమం సివిల్ పరీక్ష లకు సిద్ధమవుతున్న యు వతకు మార్గనిర్దేశం,సౌకర్యాల కల్పన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉత్తమ శిక్షణా పథకాలలో ఒకటిగా నిలుస్తోంది. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో ముఖాముఖి చర్చ నిర్వహించారు. ఈ చర్చలో ఆయన మాట్లాడుతూ 'సివిల్ పరీక్షలు భారతదేశంలో అత్యంత ప్రాముఖ్యమైన పోటీ పరీక్షలలో ఒకటని..అభ్యాసానికి సరైన దిశ, క్రమ శిక్షణ,పట్టుదల ఉంటే ఎలాంటి పోటీ అయినా అధిగమించవచ్చున్నారు. అభయహస్తం కార్యక్రమం ద్వారా యువతకు ప్రేరణ కాకుండా, అత్యుత్తమ మార్గదర్శకత్వం, వనరులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమ లక్ష్యాన్ని మరింత స్పష్టంగా నిర్ణయించుకో వచ్చని,ప్రణా ళికాబద్ధంగా అభ్యసించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, మెంటారింగ్ సహాయంగా ఉంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతేకాకుండా,యువత భారత పరిపాలన వ్యవస్థలో భాగస్వాములు కావాలంటే, అలాంటి అవకాశాల కోసం కృషి చేయాలని,నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు స్వంత అనుభవాలను కూడా పంచుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, విద్యార్థులు,కోచింగ్ సెంటర్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజా కార్యక్రమంలో మనాలి-రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, జనంసాక్షి:**రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలి-రాజ్‌ఠాకూర్ పార్వతి రాజరాజేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజలో భక్తి శ్రద్ధలతో పాల్గొని..ఈ ప్రాంత ప్రజల అభ్యుదయం, శాంతి, సౌభాగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక భజన బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భాగవత సప్తాహం మహొత్సవాన్ని మనాలి-రాజ్‌ఠాకూర్ ప్రారంభించారు. ఈ సప్తాహం సోమవారం నుండి ప్రారంభమై ఈ నెల 18వ వరకు భక్తిభావంతో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కొనసాగనుంది. ఈ సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.


# విద్యార్థులకు నులిపురుగు నిర్మూలన మందులు పంపిణీ



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 11 జనం సాక్షి...** జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం పురస్క రించుకొని మండలంలోని ఆయా గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మందులను పంపిణీ చేసినట్లు మండల మెడికల్ ఆఫీసర్ సృజన్ కుమార్ తెలిపారు. మొత్తం మండల వ్యాప్తంగా 7700 విద్యార్థులకు నూలిపురుగు మాత్రలు పంపిణీ లక్ష్యంగా ఉండగా సోమవారం ఆయా గ్రామాలలో గల విద్యార్థిని విద్యార్థులకు కలిపి 7318 నులిపురుగు మాత్రలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అందులో ఆడపిల్లలు 3043 ఉండగా 694,2954 పురుషులు ఉండగా 627నులిపురుగు మాత్రలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. 95.03% నులి పురుగు మాత్రలు అందించడం జరిగిందని మండల మెడికల్ ఆఫీసర్ సృజన్ కుమార్ తెలిపారు. మిగిలి ఉన్న విద్యార్థులకు 18 తేదీన మాత్రలను వెయ్యనున్నట్లు తెలిపారు. ఈ యొక్క అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య వైద్య సిబ్బంది,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన మాజీ వైస్ ఎంపీపీ

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామం వద్ద 2.90 కోట్లతో( పీఎం కుసుం) మంథని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోతున్న సోలార్ పవర్ ప్లాంట్ శంకుస్థాపనకి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని మంథని మండల మాజీ వైస్ ఎంపీపీ ఉదరి శంకర్, మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాంపల్లి సమ్మయ్య, మీటుకు రామ్మూర్తి, కొంతం సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఆగస్టు 11(జనంసాక్షి) :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన ఆవునూరి పద్మ తమ ఇండ్లు శిథిలావస్థలో ఉందని తమకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త రామన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమీపంలో నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.పాలకుర్తి మండలం నిట్టూరు గ్రామానికి చెందిన రామ్మోహన్ రావు సర్వే నెంబర్ 503 లోని ప్రభుత్వ భూమిలో పంపు కట్టారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సన్నవడ్ల బోనస్ అందించండి

### కలెక్టర్‌కు కోనరావుపేట రైతుల వినతి



**కోనరావుపేట(జనంసాక్షి):** తమకు సన్నవడ్ల బోనస్‌ను వెంటనే మంజూరుచేయాలని కోనరావుపేట మండల రైతులు కల్టెకర్‌కు విన్నవించారు. 3 నెలలుగా డబ్బులు అందక ఇబ్బందులు పడుతున్నామన్నారు. పెట్టిన పెట్టుబడులు రాక ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, ప్రభుత్వం చెప్పిన విధంగానే తాము పంట వేశామని దిగుబడి చాలా తక్కువ వచ్చినందున సన్న వడ్ల బోనస్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు తోట మల్లేశం కస్తూరి మధుకర్ రెడ్డి మాలోత్ శంకర్ యశ శంకర్,యాస రాజం తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (జనం సాక్షి)**ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాల య ంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి 63 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం పై విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమ స్యలు పరిష్కారమవుతాయని, ప్రజలు ఎంతో విశ్వాసంతో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను అందజేస్తారని, వాటిని ప్రతి ఒక్క శాఖ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్, కలెక్టరేట్ ఏవో మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఈసీ ఓట్ల దొంగతనం ప్రజాస్వామ్యానికి అవమానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (జనం సాక్షి)**కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు సోమవారం ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు.ఏడవ తారీఖున రాహుల్ గాంధీ ప్రెస్ మీట్ పెట్టి ఓట్ల దొంగతనం ఎలా జరిగిందో పటిష్టమైన ఆధారాలతో కళ్ళకు కట్టినట్టుగా చూపించారు.ఈసీ బీజేపీ రెండు ఒకటే అని నిరూపించారు.మోడీ ప్రధాని పీఠంపై దొడ్డి దారిన కూర్చున్నారు.ఇప్పటికైనా ఎలక్షన్ కమిషన్ కళ్ళు తెరిచి ఓటరు జాబితాను నిష్పక్షపాతంగా వ్యవహరించి తప్పులను సరిదిద్ది ప్రజాస్వామ్యానికి క్షమాపణ చెప్పాలన్నారు.ఈసీకి ఎవరైనా తమ అనుమానాలను అడిగితే వారిని బెదిరించే ధోరణి మానుకోవాలని,బీహార్ ఎన్నికలు బ్యాలెట్ తో నిర్వహించి ఓటరు జాబితాను ప్రక్షాళన చేయాలని,దీంతో బిజెపి అసలు రంగు బయటపడుతుందని,ఇప్పటికైనా తప్పు తెలుసుకొని సరిదిద్దుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా గ్రామాల వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టి తమ పోరాటం కోన సాగిస్తాం అయినా ఇలాగే కొనసాగితే ఎన్నికలు బహిష్కరించే రోజులు కూడా వస్తాయి అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, గోనె శ్రీనివాస్, గుడుగుల, శ్రీనివాస్, పాత శివ కృష్ణమూర్తి, రాజా గౌడ్, ఐరేని సందీప్, పంపరీ లక్ష్మణ్, లక్ష్మీరాజ్యం, మసూద్, రాంకుమార్ గౌడ్, సర్వర్, జమీల్, సిద్దిక్, సిరాజ్,భాస్కర్, దోమకొండ శ్రీనివాస్, లక్క పతిని గంగాధర్, కిరణ్, కస్తూర్ నరహరి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను బలోపేతం చేసే దిశగా పటిష్ట చర్యలు



**మంథని, (జనంసాక్షి) :** రైతులను బలోపేతం చేసే దిశగా సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అనుబంధ రంగాల అభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. సోమవారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, కరీంనగర్ డిసిసిబి చైర్మన్ రవీందర్ రావు లతో కలిసి మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వేరు హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 7 కోట్ల రూపాయలతో 5 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్న రెండు గోదాములకు, గుంజపడుగు గ్రామంలో 2 కోట్ల 90 లక్షల రూపాయలతో పీఎం కుసుమ్ ద్వారా ప్యాక్స్ ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో గుంజపడుగు శివారులో పి.ఎం కుసుమ్ క్రింద 3.5 కోట్ల రూపాయలతో 1 మెగా వాట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా మన పెద్దపల్లి జిల్లాలో నంది మేడారం, కాల్వ శ్రీరాంపూర్, అప్పన్న పేట, మంథని ప్రాంతాలలో 1 మెగా వాట్ చొప్పున ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 4 నెలల కాలంలో ఈ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం, గ్రిడ్ కనెక్షన్ పనులు పూర్తి చేయాలని అన్నారు. చిల్లపల్లి గ్రామంలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాము లను 7 కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. గుంజపడుగు ప్రాంతంలో సహకార బ్యాంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఆర్.బి.ఐ కు పంపాలని మంత్రి సూచించారు.

సహకార శాఖ లో 20 సంవత్సరాల కాలంగా తన వంతు కృషి చేస్తున్న కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉండే రైతు సోదరులకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాలతో పాటు అనుబంధ రంగాలైన గోదాముల నిర్మాణం, పి.ఏ.సి.ఎస్ ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు నువ్వంటే కార్యక్రమాల వల్ల రైతులను బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాల అమలులో స్థానిక ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, మంథని మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వెంకన్న,ఆర్.డి.ఓ. సురేష్, మంథని సహకార సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత గల సభ్యులను స్వయం సహాయక సంఘాలల్లో ఏర్పాటుచేయాలి




**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 10 (జనం సాక్షి) :**రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే ఉద్దేశం తో కోటి మంది మహిళను కోటిశ్వార్లను చేయాలనే సంకల్పంతో మహిళా సంఘం లో సభ్యులను ఈ నేల చివరి వరకు సంఘాలను ఏర్పాటు చేయాలనీ జడ్పీ ట్రైనింగ్ సమావేశం మందిరం లో జిల్లాలోని అన్ని మండలఏపీఎంయస్ , సీసీఎస్, ఎంఎస్ ఓబీయస్ డీఆర్ డీవో ఆదేశాలు ఇవ్వటం జరిగింది. 1)సంఘం లో లేని అర్హత గల సభ్యులను స్వయం సహాయక సంఘాలల్లో ఏర్పాటుచేయాలని తెలిపారు. 2)పెద్దల(వృద్ధుల )సంఘాలు, ఏర్పాటు వయసు60 సం.. పైన వారు. 3)విభిన్న ప్రతిభవంతుల సంఘాలు(%ూఔణ%) ఏర్పాటు మరియు 4) కిశోర బాలిక సంఘాల%ూస్త్రవ%(15-18) ఏర్పాటు చేయాలనీ అడిషనల్ డిఆర్డీవో సిబ్బంది కి తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా డిఆర్ డీవో సాయగౌడ్, మరియు అడిషనల్ డీఆర్డీవో మధుసుధన్, డీపీఎం అన్ని మండలాల ఏపీఎంఎస్, సీసీయస్, ఓబీయస్ పాల్గొన్నారు.

## తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజి జడ్పిటిసి

**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 11 జనం సాక్షి...**మానవతా మూర్తి విద్యాప్రదాత బివిపేట మండలం జనగామ గ్రామానికి చెందిన తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి 56 వజన్మదిన వేడుకలు సందర్భంగా హైదరాబాద్ నివాసంలో నాగిరెడ్డిపేట్ మండల మాజి జడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ సుభాష్ రెడ్డి తనసొంత డబ్బులు ఆరు కోట్ల రూపాయల వ్యయంతో అధునాత హంగులతో పాఠశాల భవనాన్ని నిర్మించి విద్యార్థులకు అంకితం చేశారన్నారు.యావత్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.ఇలాంటి వ్యక్తి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా యంత్రాంగంతో మంత్రి అడ్లూరి సమీక్ష



**జగిత్యాల బ్యూరో, ఆగష్టు 11,(జనం సాక్షి)**
సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ శాఖ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో, జిల్లా ప్రాథమిక. వ్యవసాయ సహకార సంఘం అధికారులతో, నీటిపారుదల శాఖ అధికారులతో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి సమీక్షించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రైతులకు ఎరువులు సకాలంలో అందించాలని, జిల్లాకు సంబంధించిన రైతాంగం మొత్తం యూరియా విషయంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం దృష్ట్యా ఈ రోజు జిల్లా కలెక్టర్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘ సంస్థల అధికారులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు అంశాలపై చర్చించడం జరిగింది. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టు నెల వరకు 23వేల 3 వందల మెట్రిక్ టన్నుల యూరియాను ఆయా గ్రామాల్లో రైతులకు అందజేయడం జరిగిందని, పోయిన ఏడాది నుండి ఇప్పటి వరకూ సుమారు 21 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సొసైటీల ద్వారా రైతాంగానికి అందజేయడం జరిగింది.ఇంకా 2 వేల మెట్రిక్ టన్నుల యూరియా గోదాములో నిల్వ ఉందని అన్నారు. ఇప్పటికే సంబంధిత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడటం జరిగింది,డిల్లీ పర్యటన సందర్భంగా అక్కడ కేంద్ర శాఖ మంత్రి ని కలవడం జరిగిందని, చైనా నుండి ముడి సరుకు దిగుమతి కొంత ఆలస్యం కావడం వల్ల ఇట్టి సమస్య ఏర్పడటం జరుగుతుందని కేంద్ర మంత్రి చెప్పడం జరిగిందని, రైతులకు యూరియా పరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకునే బాధ్యత ప్రభుత్వానిది అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు సరిపడ ఎరువుల అందుబాటులో ఉన్నాయి వ్యవసాయ శాఖ అధికారులు సహకార సంఘం అధికారులు రైతుల పట్ల ఆప్యాయతగా సానుకూలంగా రైతులతో మాట్లాడాలని, ఒకటి రెండు రోజులకు ఒకసారి ఎరువుల స్టాక్ వస్తుంటాయని, లేవు అనకూడదని, ప్రైవేట్ మందుల దుకాణాలలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్మే విధంగా రైతులకు అందించాలని అధికారులతో ఆదేశించారు.

## బహిరంగ ప్రదేశాలలో చెత్త వేసిన.. నిషేధిత ప్లాస్టిక్ వినియోగించిన జరిమానా..

మాట్లాడుతూ పైప్ లైన్ లీకేజీ లను గుర్తించి వెంటనే మరమ్మత్తు చేయించాలని ఆదేశించారు. ప్రతి రోజు నిర్ణీత వేళల్లో ఒకే సమయానికి నీటి సరఫరా చేయాలని అన్నారు ఒకే ఇంటికి రెండు నల్లా కనెక్షన్లు ఉంటే ఒకటి తొలగించాలని అన్నారు. . ప్రతి ఉపరితల ట్యాంక్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచి మొక్కలు నాటాలని అన్నారు. మెప్మా ఆర్ పి లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ పద్దెనిమిది సంవత్సరాలు నిండిన నిరుపేద మహిళలకు గుర్తించి కొత్త స్వశక్తి సంఘాలు , సమాఖ్యలు ఏర్పాటు చేయాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. పి ఎం స్వ నిధి పథకం ద్వారా లబ్ది చేకూర్చుటకు అర్హులైన వీధి వ్యాపారులను గుర్తించాలని అన్నారు. రుణాలను రికవరీ చేయడంలో సహకరించి నాన్ పెరఫా ర్మింగ్ అసెట్స్ శూన్యం చేయాలని అన్నారు. స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకునే దిశగా స్వశక్తి మహిళలను ప్రోత్సహించాలని అన్నారు. వార్డు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇంటి పన్నులు , లైసెన్స్ రుసులు చెల్లించి సహకరించేలా వినియోగదారు లను చైతన్య పరచాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు . ఈ సమావేశాల్లో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ తదితరులు పాల్గొన్నారు. కాగా వంద రోజుల కార్యాచరణ లో భాగంగా నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఆద్వర్యంలో మున్సిపల్ సిబ్బంది సోమవారం రామ్ నగర్ లో పరిసరాల పరిశుభ్రత , తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కల్పించారు . అలాగే డి ఆర్ సి సి , క%శీ% పోస్ట్ యార్డ్ , డంపింగ్ యార్డ్ సందర్శించి అక్కడ పని చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమాల్లో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ ప్యానల్స్‌ను ఏర్పాటు చేసేందుకు అన్ని ప్రభుత్వ ఆస్తుల వివరాలు తెలియజేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (జనంసాక్షి)**
రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు తదితర అన్ని ప్రభుత్వ ఆస్తుల వివరాలను వెంటనే తెలియజేయాలని విద్యుత్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో విద్యుత్ మరియు రెడ్కో శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఇంజనీరింగ్ శాఖల కార్యాలయాలు, ఆస్పత్రులు, అంగన్వాడీ భవనాలపై రూఫ్ టాప్ సోలార్ సిస్టం ద్వారా విద్యుత్ ఉత్పాదనకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లాలో గల ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఇంజనీరింగ్ శాఖల కార్యాలయాలు, ఆస్పత్రులు, అంగన్వాడీలను మండల స్థాయిలో ఎంపీడీవో, విద్యుత్ శాఖ ఏఈలు మండలంలో గల అన్ని ప్రభుత్వ ఆస్తులను సందర్శించి ఆయా సంస్థల భవనాలపై ఎండ పడే ప్రాంతాలను జాగ్రత్తగా కొలిచి వాటి వివరాలను సేకరించాలని, అదేవిధంగా ఆయా కార్యాలయాలు సంస్థలలో విద్యుత్ వినియోగం వివరాలను సేకరించి త్వరగా అందించాలని విద్యుత్ ఎస్ఈ శివకుమార్ ను ఆదేశించారు.



## సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష సమావేశం

సాగునీటి ప్రాజెక్టుల ప్రగతిని సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హైదరాబాద్‌లో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, పలు ఏజెన్సీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ కలికోట నుండి కుడి ఎడమ కాల్వల నిర్మాణ పనులు, మల్కాపేట రిజర్వాయర్ ఎడమ కాలువ కోసం భూ సేకరణ, వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి ప్రోజెక్టు పనులు, కోనరావుపేట మండల పరిధిలోని లచ్చాపేట తండా రిజర్వాయర్ కాలువ పనులు, చందుర్తి మండల పరిధిలోని ఆశిరెడ్డిపల్లి కొచ్చేరువు, సనుగుల ఎర్ర చెరువు పటేల్ చెరువులోకి నిటితో నింపే ఏర్పాట్లు తదితరాంశాలపై చర్చించారు. ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని, రైతులకు సాగునీరు సకాలంలో అందించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. ప్రాజెక్టుల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షిస్తూ, ఎలాంటి ఆలస్యం లేకుండా నాణ్యతతో పనులు పూర్తి చేయాలన్నారు.అలాగే రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల అమలులో పారదర్శకత పాటించడంతోపాటు, వ్యవసాయ ఉత్పాదకత పెరగడమే లక్ష్యంగా పని చేయాలన్నారు.ఈ సందర్భంగా అధికారుల నుండి ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో సీఈ సుధాకర్ రెడ్డి, ఈఈ సంతు ప్రకాష్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## వేములవాడలో శత (100) వార హనుమాన్ చాలీసా యజ్ఞ మహోత్సవం

**వేములవాడ(జనంసాక్షి):**
వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి సన్నిధానంలో హనుమాన్ భక్తుల ఆరాధనకు మరో అద్భుత ఆధ్యాత్మిక వేడుక సిద్ధమవుతోంది. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం జరుగుతున్న హనుమాన్ చాలీసా పారాయణం 99 వారాలు



విజయవంతంగా పూర్తి చేసుకొని, నేడు మంగళవారం 100వ వార మహోత్సవంగా ఘనంగా జరగనుంది.మంగళవారం ఉదయం 8 గంటలకు శ్రీ రాజరాజేశ్వర స్వామి గుడి ముందు నుండి శ్రీ భీమేశ్వర ఆలయం వరకు నగర సంకీర్తన నిర్వహించనున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రధాన కార్యక్రమంగా 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం జరగనుంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మహోత్సవం అనంతరం భక్తులకు మహా ప్రసాద వితరణ నిర్వహించబడుతుంది. ఈ ప్రత్యేక వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించాల్సిందిగా నిర్వాహకులు మోటారి మధు,గడప కిషోర్ రావు,కొక్కు గోపాల్ తదితరులు ఆహ్వానం పలికారు.

# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**పెద్ద కొడప్గల్ ఆగస్టు 11 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం లబ్ధిదారులకు జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి, నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు ఇవ్వకుండా మన హక్కులను కాల రాసిందని అన్నారు. 10 సంవత్సరాలలో నూతనంగా వివాహమైన వారికి, పుట్టిన పిల్లలకు రేషన్ కార్డులో జత చేయకుండా అన్యాయం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం పేదలకు వెంటనే నూతన రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, రేషన్ కార్డులు కేవలం బియ్యం అందించటం మాత్రమే కాకుండా ఆరోగ్యశ్రీ



తో పాటు అన్ని రకాల అవసరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వరి పండిస్తే ఉరే అన్నట్టుగా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సన్న బియ్యం పండించిన రైతులకు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పేదవారు సన్న బియ్యం తినాలని ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ

## బీఆర్ఎస్ హక్కులను కాలరాసింది: ఎమ్మెల్యే

చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. గ్రామాలలో గుడిసెలు ఉండకుండా పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వడం జరుగుతుందని, ఇల్లు కట్టుకోవడానికి స్థలం లేని పేదలకు కూడా స్థలం ఇచ్చి మరి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ప్రజలకు సహకరించాలని, ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని సూచించారు. తదనంతరం గ్రామాల వారీగా కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశమై గ్రామాలలోని సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, తహసిల్దార్ దశరథ్, ఇన్చార్జి ఎంపిడిఓ లక్ష్మీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు మల్లప్ప పటేల్, మోగుల గౌడ్, మోహన్, నాగిరెడ్డి, శామప్ప, సంజీవ్, శ్రీనివాస్, ఇస్మాయిల్, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు ఉన్నారు.

జనంసాక్షి

# నేటి నుండి బొగ్గు గనులపై మల్టీ డిపార్టుమెంట్ బృందాలు పర్యటన

## ○బొగ్గు నాణ్యతతోనే సింగరేణి భవిష్యత్ ○ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య

**యైటీంక్లయిన్ కాలని ఆగస్టు 11 (జనంసాక్షి) :** సింగరేణిలో నేటి నుండి బొగ్గు గనులపై మల్టి డిపార్టుమెంట్ బృందాలు పర్యటించనున్నట్లు ఏరియా జీఎం బండి వెంకటయ్య తెలిపారు. సోమవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరేన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కంపెనీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించాలన్న మరియు లాభాల బాటలో పయనించాలన్న బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుని, వినియోగదారులకు అవసరమైన నాణ్యతతో కూడిన బొగ్గును సరఫరాకై ఉద్యోగులు అందరూ నాణ్యత మరియు భద్రత ప్రమాణాలను అధిక ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ బి వెంకటయ్య గారు అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మనకు నిర్దేశించుకున్న నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని లక్ష్యాలు సాధించాలని అన్నారు సంస్థ సీఅండ్ఎండీ బలరాంనాయక్ ఆదేశాల మేరకు బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి నాణ్యమైన బొగ్గును వెలికి తీసేలా ఉద్యోగులను చైతన్యపరుస్తుమన్నారు. డివిజన్లో నేటి నుండి 16 వరకు వివిధ గనులు, డిపార్టుమెంట్లతోపాటు వివిధ సెక్షన్ల ఉద్యోగులను కలిసి సంస్థ



స్థితిగతులు, భవిష్య ప్రణాళిక, బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి నాణ్యమైన బొగ్గును వెలికి తీసేలా తదితర అంశాలను వివరించనున్నట్లు తెలిపారు. గతంతో ఒకసారి బీఎఫ్ఆర్ఐలో వెళ్లితే ఉద్యోగులే దానిని కాపాడుకొని బొగ్గును వెలికి తీసుకవచ్చి లాభాల వాటా పంచుకున్న ఘనత ఉద్యోగులేదనన్నారు. అలాంటి ఉద్యోగులు మరోమారు సింగరేణి సంస్థ ఉజ్వల భవిష్యత్తు కోసం వినియోగదారులను ఆకర్షించేలా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ నాణ్యమైన బొగ్గును వెలికి తీసి పోటీ వ్యాపారంలో వినియోగదారులకు అనుగుణంగా ముందుకు వెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీకేపీ ఏజంట్ ఏ.నెహ్రూ, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, డిజిఎం (పర్సనల్ ) పి.అరవింద్ రావు, డిజిఎం (ఐఈడీ) మురళీకృష్ణ, డీజీఎం (సివిల్) ధనుంజయ, డిజిఎం(ఇఅండ్ఎం) వెంకట రాంరెడ్డి, సీనియర్ సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, వీకేపీ మేనేజర్ రవికిరణ్, మేనేజ్మెంట్ ట్రైనీ శ్రవణ్, సీనియర్ పర్సనల్ అధికారి సాధన్ తదితరులు పాల్గొన్నారు.




# 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య

**యైటీంక్లయిన్ కాలని ఆగస్టు 11 (జనంసాక్షి) :**

79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అధికారులకు సూచించారు. జిఎం కార్యాలయంలోని కన్ఫెరెన్స్ హాల్ నందు జీఎం 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలపై ఏరియా ముఖ్య అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆగష్టు 15న నిర్వహించే స్వతంత్ర దినోత్సవ వేడుకలను కమ్యూనిటీ హాల్, 8 ఇంక్లైన్ కాలనీ నందు ఘనంగా నిర్వహించనునట్లు తెలిపారు. మొదట జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం, ముఖ్య అతిధి స్వతంత్ర దినోత్సవ సందేశం, అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమము అనంతరం పాటశాల విధార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వేడుకలకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యక్రమము విజయవంత మయ్యేలా చూడాలని ఏరియా అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఏజంట్ ఏ.నెహ్రూ, ఓసీపీ-3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, అధికారులు పి.అరవింద్ రావు, మురళీకృష్ణ, ధనుంజయ, వెంకట రామ చంద్ర, వెంకటరాంరెడ్డి, రవికిరణ్, షరీఫ్ మహమ్మద్, జె.సునీత, వేణు కుమార్, శ్రవణ్ సాధన్ తదితరులు పాల్గొన్నారు.

# మండల పార్టీ అధ్యక్షున్ని సన్మానించిన పెద్దంపేట తాజా మాజీ సర్పంచ్



కమాన్ పూర్ జనంసాక్షి:

కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా నియమితులైన ఎస్.ఎస్.అన్వర్ ను పెద్దంపేట తాజా మాజీ సర్పంచ్ చింతపట్ల నాగరాజు, పెద్దంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ అనాసి కనుకయ్య లు, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించి, స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# మద్యం సిట్టింగ్‌కు ప్రభుత్వ జూనియర్ కాలేజీ అడ్డా..

గోదావరిఖని, జనంసాక్షి:

స్థానిక జూనియర్ కాలేజ్ మద్యం సిట్టింగ్‌కు అడ్డాగా మారిందని..కాలేజీలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు బహిరంగ ప్రదేశాల్లో మూత్రవిసర్జన చేస్తున్నారని..విద్యార్థినిలు నానా అవస్థలు పడుతున్నారని..సభ్య సమాజం సిగ్గుపడే విషయమని ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ పేర్కొన్నారు.భావిభారత పౌరులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది,దేశం గర్వించే విధంగా.. అబ్దుల్ కలాంగానో..భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌గానో తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వాలు.. విద్యాసంస్థలు నిర్మించి అందులో విద్యార్థులకూ విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారన్నారు.గోదావరిఖని జూనియర్ కళాశాలలో మాత్రం అందుకు విరుద్ధంగా విద్యార్థుల ఆటస్థలంలో పట్టపగలే మందుబాబులు మద్యం సేవించడం,పాను,గుట్కా, సిగరెట్లు అమ్మడం, ఇబ్బందికరంగా మారిందన్నారు. వాహనాలు పార్కింగ్ చేయడం లాంటి అసాంఘిక కార్యక్రమాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయన్నారు.ఇలాంటి వాతావరణంలో కళాశాల కొనసాగితే విద్యార్థులు పక్కదారిపట్టి అసాంఘిక శక్తులుగా మారే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు.వెంటనే సంబంధిత అధికారులు దృష్టి పెట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ మాదిగ డిమాండ్ చేశారు.వీలైనంత తొందరగా హోల్‌సెల్ కూరగాయల మార్కెట్‌ను అక్కడి నుంచి తరలించాలని, వెంటనే కాలేజీలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



# గత 5 నెలలుగా సింగల్ ఫేస్ బుడ్డి ఓవర్ లోడ్తో ప్రాబ్లం



నాగిరెడ్డిపేట్,ఆగస్టు 11 జనం సాక్షి. మండలంలోని పెద్ద ఆత్మకూర్ గ్రామంలో గల బీసీ కాలనీలో ఎస్.ఎస్ 52.15 కెవిఏ విద్యుత్ సింగల్ ఫేస్ బుడ్డి గత ఐదు నెలల నుండి ఓవర్ లోడ్ ప్రాబ్లంతో కరెంటు కష్టాలు,ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బిసి కాలనీవాసులు తెలిపారు.ఎన్నిసార్లు విద్యుత్ అధికారులు ఏడి,ఏఈలకు ఫిర్యాదు చేసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు.మరొక సింగల్ ఫేస్ బుడ్డిని ఏర్పాటు చేసి బిసి కాలనీల కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.ప్రతిరోజు పదిసార్లు బిసి కాలనీవాసులు జంపర్ కొడుతూ ఫీజ్ వైర్ వేయాల్సి వస్తుందని తెలిపారు.ఏదైనా ప్రమాదం జరుగుతే అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని మండిపడ్డారు.